# వెన్నెలమ్మో వెన్నెల

## ఊరు పేరు అనవసరం. అందమైన పల్లెటూరది!

పచ్చని పొలాలతోనూ, సొగసైన బంతి పువ్వుల్లాంటి పల్లె పడుచులతోను కళ కళలాడుతూ ముచ్చట గొలుపు తూ వుంటుంది.

వెన్నెల రాత్రులలో ఆ పల్లె అందం వర్ణనాతీతం!

ఆ పల్లెలోని ప్రతి అణువు వెండి మలామా చేసినట్లు ధగధగ లాడి పోతుంటే — ఆ వెన్నెలని పంచిన చంద్రుడే అసూయ పడ్డట్లు మబ్బు చాటుకెళ్ళి ముఖం చిన్న బుచ్చుకుంటాడు.

వెన్న ముద్ద లాంటి వెన్నెల ఆ పల్లెని కౌగలించుకొంటే — అనిపిస్తుంది కదా, అసలా వూరికి ఊపిరే వెన్నెలని!

పగలంతా శ్రమ పడిన ఆ పల్లె జీవులు కేవలం ఆ వెన్నెల ధారలే గ్రోలి — అందులోనే జలకాలాడి బతికేస్తున్నారని పిస్తుంది!

అందుకే రేపటి కేం లేకపోయినా ఆ కళ్ళలో అంత వెలుగు!

ఆ కండలు తీరిన శరీరాల్లో అంత బిగువు!

వెన్నెల!

అటు వెన్నెల! ఇటు వెన్నెల!


ఏటి కెరటాలపై తగరపు ముక్కల్లా! చెట్ల నీడల్లో జరీ పువ్వుల్లా!

నిద్రలో చిరునవ్వు లొలికిస్తోన్న పడుచుల బుగ్గలపై ప్రియుడి ముద్దుల్లా!

అందమైన ఆడపిల్ల పెదవుల్ని కొంటెతనంతో విరిస్తే సున్నాలా వంకర తిరిగి అందంగా కనిపించే ఎర్రని లేత పెదవుల్లా గుండ్రంగా వుంది చందమామ!

చెరువు గట్టుపైన అప్పటికే ఏళ్ళ తరబడి నిలబడి, గుబురుగా, ఏపుగా పెరిగిన పెద్ద మర్రి చెట్టు ఆకులు గలగలమని లయ బద్ధంగా చప్పుడు చేస్తున్నాయి.

నలువైపులా పాకిన మ్రాను తాలూకు కొమ్మలు, ఆ కొమ్మల




# చందు సోంబాబు

నించి నేలపైకి జారిన ఊడలు... వెన్నెల వెలుగులో సొగసుగా కన్పిస్తున్నాయి.

ఆ పక్కనే వున్నది రామాలయం!

ఆ రామాలయం గోడనానుకుని క్రిందగా వున్న చెరువులో తామరాకులు, కలువ పూలు వెన్నెల్లో తళతళమని మెరుస్తున్నాయి.

చల్లగాలికి చెరువులో నీళ్ళు



పోటీలో కన్సొలేషన్
బహుమతి రూ.500
పొందిన కథ

మెల్లగా — తరంగాలుగా... కదలుతోన్న సవ్వడి!

రామాలయం మండపం పైన కొంతమంది కుర్రకారు చేరేరు. వాళ్ళలో పదినుంచి పదహారు లోపు వయసులోని ఆడ, మగా కూడ వున్నారు.

భీముడు మండపం కింద కూర్చుని సైకిల్ని పాతగుడ్డతో శుభ్రంగా తుడుస్తున్నాడు.

బాలయ్య ఆ సైకిల్‌కి చిన్న పూలదండ తెచ్చి వేసేడు.

నర్సింహ సైకిలెక్కి అక్కడున్న వాళ్ళందరి కేసి చూసేడు!

ఆ చూపుల్లో చెప్పలేనంత గర్వం!

"నర్శింహన్నా, దారిలో తాగడానికి నీళ్ళు తెచ్చివ్వనా?" నల్లయ్య గబగబా బావి దగ్గరికి పరిగెత్తి సీసాతో నీళ్ళు నింపుకొని రివ్వున తిరిగొచ్చాడు.

నర్శింహ దాన్ని అందుకుని సైకిల్ హాండిల్‌కున్న సంచిలో పెట్టాడు.

"రెండో ఆట చూసి యింత దూరం రావాలి! ఆకలేస్తుందేమోనని దొడ్లో జామకాయలు కోసి తెచ్చేను" అంది చిన్న రంగమ్మ ఒడిలోంచి జాంకాయల్ని తీసి అందిస్తూ.

నర్శింహ ఆ జామ కాయల్ని సంచిలో వేసుకున్నాడు.

"అన్నా, సిన్మా నిద్రపోకుండా చూస్తావుగా!" సుబ్బడు అమాయకంగా అడిగేడు.

"నీకేం భయం అక్కర్లా! మొత్తం సినిమా సూత్తాలే!" అంటూ సైకిల్ పెడల్ మీద కాలేసి తొక్కాడు నర్శింహ.

సైకిల్ కదిలింది.

రివ్వున వెళ్తోన్న ఆ సైకిల్ వైపు మొదటిసారి గాల్లోకి లేచిన విమానం వైపు చూసినంత ఆరాధనగా చూసేరు వాళ్ళు!

ఆ వెన్నెల రాత్రి నర్శింహ దగ్గర్లో వున్న పట్నానికి రెండో ఆట సినిమా చూడ్డానికి వెళుతున్నాడు.

వాడు సినిమాకి వెళ్తున్నాడంటే ఆ వూళ్ళోని పిల్లలకంతా వాడు సప్త సముద్రాలు దాటి అక్కడున్న పెద్ద మర్రి చెట్టు తొర్ర లోంచి రాక్షసుడి ప్రాణాలున్న బంగారు పక్షిని తెచ్చే రాకుమారిడిలా కన్పిస్తాడు.

వెన్నెలంటే నర్శింహకి ప్రాణం.

వెన్నెల్లో దారి పొడుగునా లొల్లాయి పదాలు పాడుకుంటూ సైకిల్ పైన పట్నం వెళ్ళి సినిమా చూసి రావడం వాడికెంతో




"నేనేంటే చిరాకు పడి, ఇరవై నాల్గు గంటలూ నన్ను పాదించి వేపుకు తినే నాభార్య నేను హాస్పటల్‌లో వున్నప్పుడు రోజల్లా నాదగ్గరే వుండేది" అన్నాడు రంగారావు.

"ఎంతయినా భార్యకదా; ప్రేమ వుండకపోతుందా" అన్నాడు రామారావు.

"కాదు. ఆ వార్డులో నర్స్ చాలా బావుండేదిలె..." అన్నాడు రంగారావు.

—డి.సీతాదేవి (తెనాలి)

యిష్టం!

సైకిల్ వెనక కొంత దూరం నడిచేరు అందరూ!

నర్శింహకీ వాళ్ళకీ మధ్య దూరం పెరిగింది. వాడి పాట మాత్రం లీలగా వినబడుతూనే వుంది వాళ్ళకి.

నర్శింహ ఆ మరుసటి రోజు రాత్రి ఇంటి పనులు పూర్తి చేసుకుని, భోజనం చేసి మండపం దగ్గరకొచ్చి కూర్చుని తను చూసిన సిన్మాకథని వాళ్ళందరికీ చెబుతాడు. ఆ కథ వినడానికి తహ తహలాడిపోతూ ఎదురు చూస్తారు ఆ పిల్లలందరూ.

* * *

క్రితం రాత్రి నర్శింహ సిన్మా చూసేడు.

నర్శింహ కథ చెప్పడానికి వస్తాడు. ఆ కథ వినడానికి అతని నేస్తాలందరూ మండపం దగ్గర అప్పటికే చేరేరు. కాని నర్శింహ ఇంకా అక్కడికి రాలేదు.

ఆడపిల్లలు మండపం కిందకి దిగి తొక్కుడు బిళ్ళ ఆడుకుంటున్నారు.

ఇంకొందరు "ఏడీ, నర్శింహ ఇంకా రాలేదే?" అని ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. వాళ్ళ చూపులు దాపు లోనే వున్న మునసబు అయ్యప్ప గారింటి పైన ఉంది.

అక్కడ చేరిన పిల్లలందరికీ నర్శింహని చూస్తే సినిమా హీరోని చూసినట్టుగా వుంటుంది.

నిజమే మరి! వాడంతటోడు! లేకపోతే ఆ రోజున యజమానింట్లో పడ్డ దొంగల్ని అంత తేలిగ్గా పట్టివ్వగలడా?

నర్శింహకి పదిహేనేళ్ళుంటాయి. వాడి తండ్రి నారాయణ మునసబు అయ్యప్పగారింట్లో పాలేరు పని చేసేవాడు. నారాయణ ఎంతో నమ్మకమైన మనిషి. అనుకోకుండా ఒకరోజు పొలంలో పాము కరచి మరణించేడు నారాయణ. నారాయణ భార్య రాజమ్మ లబోదిబోమని ఏడుస్తుంటే మునసబు జాలిపడి రాజమ్మని ఓదార్చి నర్శింహని పనిలో పెట్టుకున్నాడు.

ఇంటిలో పనంతా దరిదాపు నర్శింహే చూసుకుంటాడు. పొలం పనికి మాత్రం అయ్యప్ప వేరే మనిషిని పెట్టుకున్నాడు.

అలాని నర్శింహ చూస్తూ కూర్చోలేదు. మధ్య మధ్య పొలానికి వెళ్ళి అక్కడ పని కూడా నేర్చుకుంటుంటాడు. తండ్రి బతికున్నపుడు వెంట వెళ్ళి చేల గట్లపైన ఆడుకున్నవాడే నర్శింహ.

నర్శింహ చురుగ్గా వుంటాడు. చూడముచ్చటగా వుంటాడు.

దొంగ





వెనుక

"మీ వాడికి వెనుక బడిన వారి వాటలో ఉద్యోగం ఇవ్వమంటే ఎలా వీలవుతుంది?" అన్నాడు ఆఫీసురు ఆనందరావు.

"ఎందుకు వీలు కాదు, మావాడు చదువులోను, తెలివి తేటల్లోనూ బాగా వెనుక బడ్డాడు" అన్నాడు భజగోవిందం.

—కె.వి.సత్యనారాయణ మూర్తి (కొండసముద్రం)

ఆడుతూ, పాడుతూ, గెంతుతూ గిత్త దూడలా చలాకీగా వుంటాడు.

కొన్నాళ్ళ క్రితం నర్శింహ ధాన్యం కొట్టం పక్కనే పడుకున్నాడు. గోడకి కన్నం వేసి లోపలకొస్తున్న నలుగురు దొంగల్ని నర్శింహ చూశాడు. దొంగలు తనని గమనించకుండా మెల్లిగా బయటకు జారుకొని పదిమందిని పోగేసుకొచ్చి దొంగల్ని పట్టించేసేడు.

దాంతో అందరూ వాడ్ని ఆనాడు ఎంతగానో మెచ్చుకున్నారు. వాడు చేసిన ఘనకార్యానికి మునసబు చాల ఆనందిస్తోంటే నర్శింహాకి రాజ్యాలు గెలుచుకున్నంత సంబరం కల్గింది ఆ రోజు!

అప్పట్నుంచీ నర్శింహాకి వూళ్ళో ఓ ప్రత్యేకత ఏర్పడింది. చిన్న పిల్లల్లో వాడో పెద్ద సినిమా హీరో అయిపోయేడు.

నర్శింహ వారం వారం సైకిలు మీద పట్నం వెళ్ళి రెండో ఆట సినిమా చూసి వస్తాడు. ఆ సినిమా కథని తు.చ. తప్పకుండా తన నేస్తాలందరికీ ఆ మర్నాడు చెబుతాడు నర్శింహ.

నర్శింహ సిన్మా చూడ్డానికిగానూ మునసబు రెండ్రూపాయ లిస్తాడు.

ఆ డబ్బుల్తో సినిమా చూస్తాడు నర్శింహ.

—నర్శింహాకి ఆ పూట ఇంట్లో పని ఎక్కువగా వుంది. లొల్లాయి పదాలు పాడుకుంటూ పని చేసుకు పోతున్నాడే గానీ వాడి మనసు మాత్రం తన కోసం ఎదురు చూస్తున్న నేస్తాలపైనే వున్నది.

నర్శింహాకి తను కథ చెబుతుంటే ఆశ్చర్యంగా నోరెళ్ళబెట్టి నేస్తాలు వినడం ఆనందంగానూ, సంతోషంగానూ వుంటుంది. నర్శింహ కోసం మునసబు ఇంటి ముందు భీముడు, నల్లయ్య తచ్చాడుతూ తిరుగుతున్నారు.

ఆరు బయట నులక మంచంపైన పడుకొని చుట్ట కాలుస్తున్న అయ్యప్ప ఆ కుర్ర సన్నాసుల్ని చూసి లోలోపలే నవ్వుకున్నాడు.

"ఏటిరా, నర్శింహ, పని కాలేదేటిరా?" అడిగాడు.

"అయిపో వచ్చిందయ్యా!" అన్నాడు నర్శింహ.

"సరే కూడు తినిపో! ఆడ నీ కోసం సచ్చిపోతున్నార్రా సన్నాసులందరూ!!" అన్నాడు మునసబు నవ్వుతూ.

"అట్టేనయ్యా!" అని నర్శింహ ఓ సారి బయటికి తొంగి చూసాడు.

భీముడు, నల్లయ్య ఇంటి ముందు నిలబడి వున్నారు.

"నర్శింహ, అందరూ వచ్చేస్రారా!" అన్చెప్పాడు నల్లయ్య.

"వత్తన్నారా! బువ్వ తినొచ్చేత్తా!" అన్నాడు నర్శింహ.

"లగెత్తుకురా!" అని చెప్పి వాళ్ళు ఉత్సాహంగా పరుగు పరుగున వెళ్ళిపోయారు.

నర్శింహ యజమానురాలు పెట్టిన బువ్వ గబగబా తింటూ ఆలోచిస్తున్నాడు.

రాత్రి వాడు చూసిన సిన్మాలో హీరో ఎంటీ రామారావు ఎద్దుతో పోట్లాడిన సీను వాడికెంతో నచ్చింది.

"అబ్బ... ఎంత మంచి సిన్మా!" అనుకున్నాడు మనసులోనే మురిసిపోతూ.

'సిన్మాలో సూడ్డమే గాని ఎంటీ రామారావుని నేను కళ్ళతో సూడగల్నా?' అనుకొన్నాడు నర్శింహ. అలా అనుకొన్నపుడు నర్శింహాకి బోలెడంత దిగులేసింది. ఏడుపొచ్చి నంత పనయ్యింది.

నర్శింహ అన్నం తినేసి తువ్వాలు భుజంపైన వేసుకొని చకచకమని నడుస్తూ గుడి దగ్గరకి చేరుకున్నాడు.

"నర్శింహ వచ్చేడు!" అన్నాడు నల్లయ్య గంతులేస్తూ.

"నర్శింహ వచ్చేసేడు!" చిన రంగమ్మ చప్పట్లు చరుస్తూ అరిచింది.

ఆనందంతో మరికొన్ని గొంతులు పలికేయి.

నర్శింహ అందరికేసీ చూశాడు. రావాల్సిన వాళ్ళందరూ వచ్చేసేరు. వాళ్ళకేసి తృప్తిగా చూసి గొంతు సవరించుకొన్నాడు నర్శింహ.

అందరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు.

నర్శింహ కథ చెబుతున్నాడు.

అందరూ కథ ఆసక్తిగా వింటున్నారు.

ఆ వెన్నెల రాత్రి వాడు చెబుతోన్న ఆ కథ సుధావాహినిలా వాళ్ళ చెవుల్లోకి ప్రవహిస్తోంది.

వాళ్ళ కళ్ళలో సిన్మా చూస్తోన్న అనుభూతి ప్రస్ఫుటంగా కన్పిస్తోంది!

వాళ్ళందరికీ సినిమా చూసే అవకాశం లేదు!

అందుకుగాను పట్నం వెళ్ళాలి! డబ్బులుండాలి! — ఇవన్నీ ఉన్నా ఇంట్లో పెద్దవాళ్ళు ఒప్పుకోవాలి!

అందుకే అందులో ఎవడన్నా సిన్మాకి పోవడం జరిగితే అది జన్మానికే శివరాత్రి!

వాళ్ళలో నర్శింహాని కొక్కడికే ఆ అదృష్టం కల్గింది. తండ్రి లేని

బడాయి



వాడంటే మునసబుకు జాలి. అందుకే పట్నం పోయి సిన్మా చూసి రమ్మని తనే డబ్బులిస్తాడు. తల్లి ఏమనదు.

వాడు సినిమా చూసొచ్చి పూసగుచ్చినట్టుగా కథ చెబుతోంటే కుర్ర సన్నాసులందరూ పడి చచ్చిపోతారు.

— నర్శింహ మంచి ఊపులో వున్నాడు.

నర్శింహ కథ చెబుతున్నాడు.

అందరూ వింటున్నారు.

నర్శింహ చెబుతోన్న సన్నివేశానికి వాళ్ళ రోమాలు నిక్కబొడుచు కుంటున్నాయి. వాడి వేపే చూస్తున్నారు కళ్ళార్పకుండా.

"వాణిశ్రీ పరిగెత్తుతోంది... చుట్టూ ఎవరూ లేరు.. నలుగురు రౌడీలు... కోర మీసాలతో వాణిశ్రీ వెంబడి పడ్డారు. వాణిశ్రీ పరుగెత్తలేక పోతోంది. ఆయాస పడిపోతోంది, కింద పడిపోయేలా తూలిపోతోంది. వళ్ళంతా చెమటలు పడుతున్నాయి..."

"రౌడీలు వాణిశ్రీ వెంట ఎందుకు పడ్డారు?" రంగమ్మ అడిగింది.

"వాళ్ళ చేతుల్లో కత్తులున్నాయా?" నల్లయ్య భయంగా అడిగాడు.

"ఛీ, నాయాలు! కథ చెబుతోంటే మధ్యలో బోడి అనుమానాలూ! చెబుతున్నాడుగా — చెప్పనీ!" విసుక్కున్నాడు సుబ్బడు.

నర్శింహ నవ్వి మెచ్చుకోలుగా సుబ్బడి కేసి చూసి మళ్ళీ కథ మొదలు పెట్టేడు.

"ఎంత వరకు చెప్పా(నా! అదే చెమటలు పడుతున్నాయి. రౌడీలు దగ్గరయి పోయారు. వాణిశ్రీకి ఇంకేం చెయ్యాలో తోచలేదు! గభాల్న గోదార్లో దూకేసింది!"

"అయ్యో చచ్చిపోయిందా?" రంగమ్మ బాధగా అడిగింది.


"వుండహె. అసలు కథ ఇక్కడే వుంది. ఇంతలో ఓ కారొచ్చి గోదారి పక్కన ఆగింది. అందులోంచి ఎంటీ రామారావు దిగాడు. అది చూసి రౌడీలు పారిపోయారు — అంతే — ఎంటీ రామారావు వంతెన మీదికెక్కి గోదావరిలో దూకేసేడు"


"అయ్య బాబోయ్. ఆయన కూడా..." బాలయ్య కెవ్వుమని అరిచేడు.

నర్శింహకి ఉత్సాహంగా వుంది. తను కథ చెబుతుంటే సన్నాసోళ్ళు ఆగలేక ఛస్తుంటే మంచి సరదాగా వుంది వాడికి.

"అదేం కాదోచ్! వాణిశ్రీని రక్షించడానికి దూకేడన్న మాట!

**అలవాటు**



**బంధువు**

"మొన్న అప్పారావు కనబడి వాడు మీకు చాలా దగ్గర బంధువునని చెప్పాడు." అన్నాడు రామారావు, రంగారావుతో.

"అవును..." అన్నాడు రంగారావు

"కానీ చూడండి, వాడుట్టి అడ్డగాడిద" అన్నాడు రామారావు.

"ఆ... అయితే అయివుండవచ్చు" అన్నాడు రంగారావు.

—మం(తాల (శ్రీకాకుళం)

ఆ తర్వాత తడి బట్టల్తో ఒడ్డుకి తీసుకొచ్చేసాడు ఎంటీ రామారావు!"

"భలే! భలే!" అంది రంగమ్మ ఆనందంగా చప్పట్లు చరుస్తూ.

"నన్నెందుకు బతికించావు. నేను చచ్చిపోతాను." అంది వాణిశ్రీ ఎంటీ రామారావు గుండెలపైన అదోరకంగా చేతుల్తో కొడుతూ.

రామారావు ఠీవిగా నవ్వేడు.

"నిన్నిప్పుడు కాపాడాను. నువ్వు నాదానివి!" అన్నాడు.

"అంతే పాట..."

"నువ్వు నా దానివే, చలిగా ఉందా?"

"నువ్వు నా వాడివే, చలిగా వుంది."

అందరూ వింటున్నారు.

నర్శింహ చెబుతున్నాడు.

కథ పూర్తయింది. చివర్లో వాణిశ్రీని రామారావు పెళ్ళి చేసుకుంటాడు.

ఒక్కొక్కళ్ళూ లేచేరు. నర్శింహ చెప్పిన కథని ఒకరికొకరు చెప్పుకుంటూ ఉత్సాహంగా ఇళ్ళకేసి కదిలేరు.

* * *

సాయం(తం అయిదవుతోంది. మునసబు అయ్యప్ప గోగునారతో తాడు పేనుతున్నాడు. నారని పక్కనే కూర్చుని సాపు చేస్తున్నాడు నర్శింహ.

అక్కడికి కాస్త దూరంలో కుర్రాళ్ళు గోళీలాట ఆడుకుంటున్నారు.

మునసబు చెబుతోన్న మాటలు వింటూ పనిలో వున్నాడు నర్శింహ. అంతలో భయంకరంగా ఓ ఎద్దు రంకె వినబడింది. ఆ రంకె విని నర్శింహ ఉలిక్కిపడ్డాడు. అయ్యప్ప ఛివాల్న లేచి నించున్నాడు.

బాగా బలిసిన ఓ ఎద్దు రోషంతో బాణంలా దూసుకొస్తోంది. పిల్లలు... గోళీ లాడుతున్న పిల్లలు... చూస్తూ వూరుకుంటే పిల్లల్ని తొక్కేస్తుంది. చచ్చిపోతారు.

అంతే! నర్శింహ గభాల్న ఎద్దుకి అడ్డంగా పరిగెత్తుకుని వెళ్ళాడు. ఎద్దు రోషంతో గుర్రుగా చూసి కొమ్ముతో విదిలించి కొట్టింది నర్శింహని.

ఆ దెబ్బకి నర్శింహ ఎగిరి అవతల పడ్డాడు. ఎద్దు ముందుకి బాణంలా దూసుకెళ్ళి పోయింది.

నర్శింహకి బాగా దెబ్బలు తగిలాయి.

"నీకు బుద్ధుందా లేదా గాడిద కొడకా! ఎద్దుతో కుస్తీ పడతావా? అదృష్టం కొద్దీ బతికిపోయావు!" అని కేక లేసేడు అయ్యప్ప.

అక్కడ చేరిన వాళ్ళు కూడా



నిన్నటిదా?

హోటల్ కెళ్ళాడు అహోబలరావు.

"ఈ పెసరట్టు వాసనేస్తోంది; నిన్నటిదా?" అడిగాడు సప్లయర్‌ని.

"నిన్నటిదైతే ఈ రోజు ఇవ్వరండి. రేపిస్తారు" అన్నాడు సప్లయర్.

—కె.వి.సత్యనారాయణ మూర్తి
(కొండసముద్రం)

నర్సింహని తిట్టారు.

అది వాడికి చాలా చిన్నతనంగా అనిపించింది. ఆచార్లుగారు వచ్చి మందులు వేసి దెబ్బలు తగిలిన చోట కట్లు కట్టారు.

"ఏమిటిలా జరిగింది?" అని బాధ పడ్డాడు నర్సింహ.

ఎన్ని సినిమాల్లో చూడలేదు తను. హీరో ఎద్దుతో పోట్లాడటం. ఆఖరికి పులితో కూడా ఫైటింగ్ చూశాడు. మరి తను ఆ ఎద్దుని ఆపలేక పోవడం ఆశ్చర్యంగా అనిపించింది వాడికి.

"నర్సింహా, ఈ వారం సినిమా కెళ్ళవు కదూ!" చిన రంగమ్మ అడిగింది జాలిగా.

"ఉహు..." బాధగా మూలిగేడు.

"ఈ వారం నర్సింహ మనకి కథ చెప్పడా!" అన్నాడు నల్లయ్య నిరుత్సాహంగా గుడ్ల నీరు తిరుగుతుండగా.

"పోన్లేరా, నర్సింహకి దెబ్బలు నయం అయ్యేవరకు పాత కథలే చెప్పించుకుందాం!" అన్నాడు భీముడు.

నర్సింహ మూలిగాడు.

* * *

నర్సింహ కోలుకున్నాడు. దాంతో అతని స్నేహితు లందరికీ చాలా ఆనందం కలిగింది. క్రితం రాత్రే నర్సింహని సిన్మాకి పంపారు.

అంతే ఆ రోజు నర్సింహ కథ చెబుతాడు.

నర్సింహ కూడా గబగబా తన పనులు చేసేసు కుంటున్నాడు.

క్రితం రాత్రి "మూగ మనసులు" సిన్మా చూసేడు వాడు. ఆ సిన్మా ఎంతో నచ్చింది నర్సింహకి. చివర్లో నాగేశ్వరావూ సావిత్రీ గోదావరిలో సుడి గుండంలో పడి చచ్చిపోతారు. అదెంతో బాధ కలిగింది వాడికి. సావిత్రీ నాగేశ్వరావూ పెళ్ళి చేసుకుంటే ఎంత బాగుండేది!

"నర్సింహా!" పిలిచింది మునసబు భార్య.

"ఏంటమ్మ గోరూ?"

"ఓ కావిడి నీళ్ళు తేరా, నీళ్ళసలు లేవు!" అంది.

"అలాగే నమ్మగోరు" అని కావిడి తీసుకుని బయలు దేరేడు నర్సింహ.

'కన్నులు కలవాల, ఎన్నెల్లు కాయాలా

ఎన్నెలకే మనమంటే కన్ను కుట్టాలా!'

కూని రాగం తీస్తూ కడవల్లోకి నీళ్ళు తీస్తున్నాడు నర్సింహ. అంతలో కెవ్వు మన్న కేక వినబడింది.

నర్సింహ చేతిలో కడవ నీళ్ళలోకి జారిపోయింది. ఎవరో పాప నీళ్ళలో పడింది. మునక వేస్తోంది.

నర్సింహ అయోమయంగా చూసేడు. ఆ పాపని రక్షించడానికి గభాల్న నీళ్ళలో దూకేసేడు.

అదే సమయంలో అది జూసి కరణంగారి పాలేరు నీళ్ళలోకి దూకేసేడు.

ఊరు ఊరంతా వెన్నెల్లో వెలిగి పోతోంది.

వెన్నెల ముద్దల్లాంటి వెన్నెల!

వెన్నెలంటే నర్సింహ కెంతో యిష్టం!

అమావస దాటి మళ్ళీ వెన్నెలొచ్చింది!

అ కానీ నర్సింహ యికరాడు!

వెన్నెలనే ఊపిరిగా భావించి బతికిన పిచ్చి సన్నాసి నర్సింహ.

సినిమా కథలనే జీవిత సత్యాలుగా భావించిన వెర్రివాడు నర్సింహ.

వెన్నెల!

సరసరా ప్రాకుతోన్న త్రాచు లాంటి వెన్నెల.

చెట్ల నీడలో పొడల పాములా భయంకరంగా తోస్తున్న వెన్నెల!

ఎటు చూస్తే అటే వెన్నెల!

ఎవరికీ ఆనందాన్ని పంచలేని వెన్నెల!

ఆఖరి సారిగా వాడి నోటి వెంట వెలువడ్డ చరణం.

వెన్నెలకే మనమంటే కన్నుకుట్టాల!

వెన్నెల ఏమీ ఎరుగని నంగనాచిలా పాకుతోంది!

ఆ వెన్నెల్లోనే నర్సింహ చితిలో కాలిపోయేడు!

బూడిదై పోయాడు. ఆ వూరిలో మట్టిలో మట్టిగా కలిసి పోయేడు!

ఆరామాలయం మండపంలో భీముడు, నల్లయ్య, బాలయ్య, చిన రంగమ్మ మొదలైన వాళ్ళంతా చేరారు.

నర్సింహ కథ వినే వాళ్ళందరూ వచ్చారు.

కానీ కథ చెప్పే నర్సింహ రాలేదు.

ఒకరి మొహంకేసి ఒకరు చూసుకున్నారు దిగులుగా!

నర్సింహ ఇక రాడు!

ఇక కథ చెప్పడు!

భీముడి గొంతు వణికింది. వాడు వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. బాలయ్య కళ్ళలో నీరు, రంగమ్మ లంగాలో కట్టి తీసుకొచ్చిన జామ పళ్ళు కిందికి జారిపోయినయి.

బాలయ్య మెల్లగా మెట్లు దిగాడు.

అతని కళ్ళలోంచి నీళ్ళు దారాపాతంగా జారిపోతూ ఆ వెన్నెల్లో ముత్యాల సరాల్లా మెరుస్తున్నాయి.

అతని వెంట ఒక్కొక్కరే మండపం దిగి తలా ఒక దిక్కుకి బయలుదేరేరు!

ఆ అడుగుల్లో ఉత్సాహం లేదు!

కథ విని ఉత్సాహంగా కబుర్లు చెప్పుకుంటూ కదిలే నేస్తాలు ఈనాడు మౌనంగా రోదిస్తూ కదులుతున్నారు.

వెన్నెల్లో వాళ్ళ నీడలు పొడవుగా వాళ్ళ గుండెల్లో క్షణ క్షణానికీ పెరుగు తోన్న దుఃఖంలా వ్యాపిస్తున్నాయి!

వాళ్ళలా వెళ్ళిపోతుంటే అ భూమిని కౌగలించిన వెన్నెల వెల వెలా పోయింది.

చందమామని మబ్బుతెర కప్పేసింది.

*

